# మరోసారి ఆశీర్వదించండి

- బోధన్ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా
- జోరుగా బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం



సంగం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా

బోధన్, నవంబర్ 6: నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో ఎంతో గ్రామాలు, పట్టణం ఎంతో అభివృద్ధి చెందాయని, బోధన్ ఎమ్మెల్యేగా మరోసారి షకీల్‌ను ఆశీర్వదించాలని బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా కోరారు. బోధన్ మండలంలోని సంగం, మినార్‌పల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేగా మహ్మద్ షకీల్‌ను గెలిపిస్తే పూర్తి స్థాయిలో గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆమె అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలు చేస్తున్న షకీల్‌ను ఆదరించాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో ఆమెకు పలువురు మహిళలు ఘనస్వాగతం పలికారు. పలువురు తమ సమస్యలపై వివరించారు.



పేపర్‌మిల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి**

రెంజల్, నవంబర్ 6: బోధన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌ను భారీ మెజారిటీతో తెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలో ప్రచారం నిర్వహించారు. పేపర్ మిల్ గ్రామంలో ప్రధాన రోడ్డు గుండా ఎన్నికల ప్రచార ర్యాలీని సర్పంచ్ అలిమా ఫారుఖ్‌ఖాన్ ప్రారంభించారు. ఇంటింటా తిరుగుతూ షకీల్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అవేజ్ ఖాన్, ముఖీద్, అబ్బగొని శ్రీకాంత్, రమేశ్, షేరుఖాన్, మైనొద్దీన్, ఫెరోజ్, ఫాజిల్ ఖాన్, ముస్తాఫా, ముజీద్, విశ్వనాథ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్సీ కవితకు చేపలను అందిస్తున్న గంగపుత్రులు

## ఎమ్మెల్సీ కవితకు చేపలను అందించిన గంగపుత్రులు

బోధన్, నవంబర్ 6: బోధన్ పట్టణంలో సోమవారం రాత్రి జరిగిన 'కులసంఘాల గర్జన' సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు, సభకు వచ్చిన బీసీ నాయకులకు బోధన్ నియోజకవర్గంలోని గంగపుత్రులు పెద్ద పెద్ద చేపలను బహూకరించారు. వీటిని గంగపుత్రుల సంఘం బోధన్ నియోజకవర్గం నాయకుడు, మాజీ డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు మాగిరి పోశెట్టి అందించారు.

## రాంరెడ్డి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు: ఎమ్మెల్యే



పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే షకీల్

నవీపేట, నవంబర్ 6: బీఆర్ఎస్ నాయకుడు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగేపురం రాంరెడ్డితో తనకు 23 ఏండ్ల అనుబంధం ఉందని, ఆయన అకాల మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లేటని స్థానిక ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో రాంరెడ్డి పార్థివ దేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. స్థానిక విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడారు. తాను 23 ఏండ్ల క్రితం తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటి నుంచే రాంరెడ్డితో తనకు అనుబంధం ఉందని అన్నారు. స్థానికంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆయన ఆకస్మికంగా మృతి చెందగా బాధాకరమని అన్నారు. రాంరెడ్డి భార్య భారతి, కుమారులు లక్ష్మీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సోదరులు నర్సారెడ్డి, ఎన్ ఎన్ రెడ్డి, రవీందర్‌రెడ్డికి ధైర్యం చెప్పి ఓదార్చారు. రాంరెడ్డి మృతికి సంతాప సూచకంగా మండల కేంద్రంలో మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపార సముదాయలను స్వచ్ఛందంగా మూసి ఉంచారు. రాంరెడ్డి అంత్యక్రియల్లో వ్యాపారులు పాల్గొన్నారు. అంతకు ముందు పలు పార్టీల నాయకులు నివాళులర్పించారు. అంత్యక్రియల్లో బీఆర్ఎస్ నాయకులు వి.నర్సింగ్‌రావు, తెడ్డు పోశెట్టి, బీడీ దాస్, భాగారెడ్డి, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### 108 అంబులెన్సులో ప్రసవం



శిశువును అప్పగిస్తున్న టెక్నీషియన్ లక్ష్మణ్

శక్కర్‌నగర్, నవంబర్ 6: బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ దవాఖానకు ఓ గర్భిణీని తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో పురుటినొప్పులు రావడంతో ఆదివారం అర్ధరాత్రి 108 అంబులన్సులో సుఖ ప్రసవం జరిపించామని అంబులెన్సు సిబ్బంది సోమవారం తెలిపారు. సిబ్బంది కథనం మేరకు.. కోటగిరి మండంలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గర్భిణి పుప్పాల ఈరమణికి ఆదివారం అర్ధరాత్రి పురిటినొప్పులు వచ్చాయి. ఆమెను 108లో బోధన్ తరలిస్తుండగా, రుద్రూర్ సమీపంలో పురుటి నొప్పులు అధికం అయ్యాయి. వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపి ఈఆర్‌సీపీ వైద్యుడు గోపినాథ్ సూచనల మేరకు మహిళకు టెక్నీషియన్ లక్ష్మణ్ ప్రసవం జరిపించారు. రెండో కాన్పులో మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లితోపాటు శిశువును బోధన్ దవాఖానలో చేర్పించారు. 108లో ప్రసవం జరిపించిన టెక్నీషియన్ లక్ష్మణ్, పైలట్ కేశవ్ కుమార్‌ను కుటంబీకులు, వైద్యులు అభినందించారు.

### స్వేచ్ఛగా ఓటు వేయాలి

నవీపేట, నవంబర్ 6: మండల కంద్రంలో నార్త్ రూరల్ సీఐ సతీశ్, ఎస్సై యాదరగిగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ సతీశ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ప్రజలు ఓటు వేసేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు సీఐ తెలిపారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



సాటాపూర్ సర్పంచ్ సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

రెంజల్, నవంబర్ 6: పేపర్‌మిల్ గ్రామానికి చెందిన కొందరు యువకులు సోమవారం సాటాపూర్ సర్పంచ్ వికార్‌పాషా సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో సులేమాన్‌ఖాన్, అర్బస్‌ఖాన్, అర్మన్‌ఖాన్ తోపాటు 22 మంది యువకులు ఉన్నారని సర్పంచ్ వికార్ పాషా తెలిపారు. పేపర్‌మిల్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అవేస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల ఆశీర్వాద సభకు తరలిన నాయకులు

బోధన్ రూరల్ , నవంబర్6: బోధన్ పట్టణంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనానికి సోమవారం బోధన్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలివెళ్లారు. కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

**షకీల్ గెలుపే లక్ష్యంగా ..**

నవీపేట, నవంబర్ 6: బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్ గెలుపే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగుతున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు, సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల నుంచి బోధన్‌లో నిర్వహించిన కుల సంఘాల ఆశీర్వాద సభకు తరలి వెళ్లారు.

**రెంజల్ మండలం నుంచి..**

రెంజల్, నవంబర్ 6: బోధన్ పట్టణంలో నిర్వహించిన కుల సంఘాల ఆశ్వీరాద సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజలు తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూమారెడ్డి తెలిపారు.



బోధన్ మండలం నుంచి కుల సంఘాల సభకు వెళ్తున్న నాయకులు

### రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య

నవీపేట, నవంబర్ 6: మండల కేంద్రంలో బట్టోడు బాగు వద్ద నందిపేట్ వెళ్లే దారిలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పురుగుల మందు తాగి సోమవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై యాదగిరగౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం గ్రామానికి చెందిన బుడ్డ వెంకట సుబ్బారెడ్డి(50) కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపారంలో నష్టం రావడంతో అప్పుల బాధలు ఎక్కువయ్యాయి. ఇటీవల నవీపేట మండలం కమలాపూర్ గ్రామంలోని అత్తగారి ఇంటికి వచ్చాడు. మనస్తాపానికి గురైన వ్యాపారి సోమవారం ఉదయం గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలిసిన కమలాపూర్ గ్రామస్తులు మృతుడి భార్య బుడ్డా పద్మావతికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మృతదేహానికి పోలీసులు పంచనామా చేసి పోస్టు మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు.

### అమరవీరులకు నివాళి

శక్కర్‌నగర్, నవంబర్ 6: బోధన్ పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సోమవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవ సభను నిర్వహించారు. భూమి, భుక్తి, విముక్తి పోరాటాల్లో అసువులు బాసిన పలువురు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ బోధన్ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య, నాయకులు సురేశ్, నజీర్, వినోద్, లక్ష్మణ్ గౌడ్, భూమన్న, దేవదాసు, సాయాగౌడ్, బాష, పేట సాయిలు పాల్గొన్నారు.